# సంక్షేమం అభివృద్ధితో గెలుస్తాం..

- ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ మేరీగమురళీధర్
- ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ సుడిగాలి పర్యటన
- మాఘ మాసం వైసిపి ఆత్మీయ సమావేశాలలో బిజీ బిజీ.
- గూడూరు మండలంలో .ఎన్నికల ప్రచారానికి సంయుద్ధమైన ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్.

3




# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

తిరుపతి నెల్లూరు





సోమవారం ఫిబ్రవరి 12 2024 పేజీలు : 8




# ప్రజలే మా బలం..బలగం

- ఓజిలి గ్రామ ప్రజలే మా బలం.. మాబలగం..
- తిరుపతి పార్లమెంటు బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య
- ఎన్నికల్లో తేదేపా నుఆశీర్వదించండి..
- ఓజిలి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తాం
- చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవడం తథ్యం
- తిరుపతి పార్లమెంటు బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య

ఓజిలి గ్రామ ప్రజలే మీరే మా బలం మాబలగం అని గ్రామ ప్రజలే మా ఆస్తి అని ఎన్నికల్లో తేదేపా ను ఆశీర్వదించాలని ఓజిలి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తాం అని రాష్ట్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అవడం ముఖ్యమని ఎన్నికల్లో గెలవడం తథ్యమనిరాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం చంద్రబాబు తోనే సాధ్యం అని తిరుపతి పార్లమెంటు బిసి సెల్ కార్యవర్గ సభ్యులు తేదేపా సీనియర్ నాయకులు పాడి వెంకటసుబ్బయ్య ప్రజలకు పిలుపునిచ్చారు. సీఎం జగన్‌రెడ్డి నియం తృత్వాన్ని భరించలేక వైసీపీ నాయకులు ఆ పార్టీని వీడు



తున్నారని, త్వరలోనే వైసీపీ ఖాళీ కావడం ఖాయమని తెలి పారు. అప్పులకుప్పగా మార్చిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలంటే చంద్రబాబుతోనే సాధ్యమని రాష్ట్రప్రజలకు అర్థమైందని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం ప్రతిఒక్కరిని మోసం చేసిందని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో నారా చంద్రబాబు నాయుడు నా, ఓజిలి మండలంనిగెలిపించి ఓజిలి మండలం అభివృద్ధికి పాటుపడాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

2

రాము -ఓజిలి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్)





# నలుగురు పోలీసులు బలి

- తిరుపతి పోలీసులపై ఎన్నికల సంఘం కొరడా
- నలుగురు పోలీసులపనస్పెన్షన్ వేటు
- ముగ్గురు సిఐలు, ఒక ఎస్సై, హెడ్ కానిస్టేబుల్ సస్పెన్షన్
- ఎన్నికల అధికారుల్లో వణుకు
- మరో 10 మంది వరకు సస్పెండ్ అయ్యే అవకాశం
- రాజకీయ నాయకులపై కూడా కేసులు పెట్టే అవకాశం
- కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసిన పురందేశ్వరి, రత్నప్రభ, పనభాక లక్ష్మి
- తిరుపతి పార్లమెంటు ఉప ఎన్నికలో దొంగ ఓట్లు వేయించిన వైనం

వివరాలు 2లో

... తిరుపతి బ్యూరో, ప్రజా ప్రశ్న

ప్రజాప్రశ్న సోమవారం 12 ఫిబ్రవరి 2024

# ప్రజలే మా బలం..బలగం

**రాము –ఓజిలి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** ఓజిలి గ్రామ ప్రజలే మీరే మా బలం మాబలగం అని గ్రామ ప్రజలే మా ఆస్తి అని ఎన్నికల్లో తేదేపా ను ఆశీర్వదించాలని ఓజిలి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తాం అని రాష్ట్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అవడం ముఖ్యమని ఎన్నికల్లో గెలవడం తథ్యమని తిరుపతి పార్లమెంటు బిసి సెల్ కార్యవర్గ సభ్యులు తేదేపా సీనియర్ నాయకులు పాడి వెంకటసుబ్బయ్య ఓజిలి గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అరాచపాలనకు స్వస్తిఫలకాలని రాష్ట్ర ప్రజలు సంతోషంగా జీవించాలంటే తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని ఆయన అన్నారు. ముందుచూపు దూర దృష్టి ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తూ ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా స్వర్ణాంధ్ర ప్రదేశ్ దిశగా అడుగులు వేయాలంటే గూడూరు నియోజకవర్గం ఇంకా అభివృద్ధి చెందాలంటే విజన్ ఉన్న నాయకులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం దోపిడీ తప్ప ఏమీ జరగటం లేదు అని పిల్లల భవిష్యత్, భావితరాల భవిష్యత్తు నిలు వునా నాశనం చేస్తున్నారు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. యువత రాష్ట్రం నుంచి వలసలు పోతున్నారంటూ ఆయన స్పష్టం చేశారు. దోపిడీ విధానం తప్ప రాష్ట్రంలో ఏం జరుగుతుంతో అందరికీ అర్థమవుతోందని, ఇకనైనా బంగారు భవిష్యత్ అందించే వారినే గుర్తించాలని ప్రజలను కోరారు. కుప్పం నియోజకవర్గం నుంచి ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది మంత్రిగా, ముఖ్యమంత్రిగా విశేష అనుభవం ఉన్న మచ్చలేని నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే దర్శనీకుడు విజన్ ఉన్న నాయకుడు బిల్ గేట్స్, బిల్ క్లింటన్, సత్య నాదెండ్ల, వంటి అగ్ర నాయకులతో కలిసి సాఫ్ట్ వేర్ రంగాన్ని పరుగులు పెట్టించి ప్రపంచ దేశాలలో ఆంధ్రులు, వివిధ సాఫ్ట్వేర్ రంగాల్లో స్థిరపడి ఉద్యోగాలు చేస్తున్నారంటే చంద్రబాబు హైదరాబాదును నిర్మించిన హైటెక్ సిటీ లక్షలాదిమంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపారని ఆయన పేర్కొన్నారు.

# పార్టీ బలోపేతానికి యువత అవసరం

**పార్టీలో చేరిన యువతను అభినందించిన పురుషోత్తం రెడ్డి**

**రాము– గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల్లో భారతదేశం ప్రపంచ దేశాల్లో పోటీ పడుతుందని గూడూరు నియోజకవర్గ బిజెపి కన్వీనర్ పురుషోత్తం రెడ్డి పేర్కొన్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి యువత ప్రాధాన్యత ఎంత అవసరం ఉందని ఆయన తెలిపారు. ఆదివారం తిరుపతి పార్లమెంట్ జిల్లా గూడూరు నియోజకవర్గం గూడూరు అర్బన్ మండలంలో గోగినేని పురంలో గూడూర్ అర్బన్ మండల పార్టీ అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు ఆధ్వర్యంలో ఇటీవల రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన యువ వ్యాపారవేత్తలు కె దయాకర్ , వి రాఘవేంద్ర, సురేష్ లకు అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గూడూరు అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి యువ వ్యాపారవేత్తలను శాలువాలతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గ, తిరుపతి పార్లమెంట్ స్థానాల్లో బిజెపి అభ్యర్థులు గెలుపుకు పార్టీ కార్యకర్తలు నాయకులు సైనికుల కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కో కన్వీనర్ కుంటా నరేంద్ర,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నలుగురు పోలీసులు బలి

**తిరుపతి బ్యూరో (ప్రశ్న న్యూస్)** 2021లో జరిగిన తిరుపతి పార్లమెంట్ ఉపఎన్నికల్లో ఎఫిక్ కార్డులతో దొంగ ఓట్లు వేయించారని, అక్ర మాలు జరిగాయంటూ ఫిర్యాదులు వచ్చినా చర్యలు తీసు కోలేదనే నెపంతో కొందరు తిరుపతి జిల్లా పోలీసు అధికారులపై ఎన్నికల కమిషన్ వేటువేసింది. తిరుపతి పార్ల మెంటు ఉప ఎన్నికల్లో జరిగిన అవకతవకలకు సంబం ధించి తాజాగా ముగ్గురు పోలీసు అధికారులు, ఓ హెడ్కా నిస్టేబుల్ సస్పెండ్కాగా మరో ఇద్దరు పోలీసు అధికారులు వీఆర్కు బదిలీ అయ్యారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషా సస్పెన్షన్తో మొదలైన కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు తాజాగా మరో నలుగురి సస్పెన్షన్కు కారణమ య్యాయి. 2021వ సంవత్సరంలో జరిగిన తిరుపతి లోక్సభ ఉప ఎన్నికల్లో అధికార పార్టీ నేతలు ఇతర ప్రాంతాల ఓటర్లను బస్సుల్లో తరలించి మరీ పోలింగ్ చేయించారు. వారికోసం ఏకంగా 34 వేల ఓటరు ఐడీ కార్డులను అక్ర మంగా డౌన్లోడ్ చేయించారు. ఈ వ్యవహారాన్నంతటినీ చూసీచూడనట్టు వ్యవహరించిన పోలీసులు ప్రతిపక్షాలు ఆధారాలతో సహా ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకో లేదు. పైగా కాలక్రమంలో ఆయా కేసులను కొట్టివేశారు. ఈ వ్యవహారంపై స్పందించిన కేంద్ర ఎన్నికల కమిషన్ దర్యాప్తునకు ఆదేశించింది. పోలీసుల బాధ్యతా నిర్వహణపై దర్యాప్తుచే ఉన్నతాధికారులు పలువురు పోలీసు అధికారులు నిర్ల క్ష్యంగా వ్యవహరించడంతోపాటు ఫిర్యాదులపై సక్రమంగా దర్యాప్తు చేయలేదని, ఆరోపణలు వచ్చినవారిని విచారించ లేదని నిర్ధారించారు. అలాగే దొంగ ఓట్లపై వచ్చిన ఫిర్యా దుల మేరకు ఆయా దొంగ ఓటర్లకు చెందిన ఎపిక్ కార్డులు, ఆధార్ కార్డులు ఇతర వివరాలను కూడా సేక రించి భద్రపరచాల్సి ఉండగా అవేమీ చేయలేదని కనుగొ న్నారు. ఎటువంటి విచారణ లేకుండానే ఆయా కేసులను మూసివేసినట్టు గుర్తించారు. దీంతో ఉన్నతాధికారుల ఆదే శాల మేరకు అందుకు బాధ్యులైన పోలీసు అధికారులు, సిబ్బందిపై అనంతపురం రేంజి డీఐజీ చర్యలు తీసు కుంటూ ఆదేశాలు జారీ చేశారు. అప్పట్లో ఈస్ట్ పోలీస్ స్టేషన్ సీఐగా పనిచేసి ప్రస్తుతం తిరుపతి ఎస్ బీ సీఐగా పనిచేస్తున్న బీవీ శివప్రసాదరెడ్డి, ఎస్ఐగా పనిచేసి ప్రస్తుతం వీఆర్లో ఉన్న ఎ.జయస్వాములు, అప్పట్లో స్టేష న్ రైటర్గా పనిచేసిన హెడ్కానిస్టేబుల్ కె. ద్వారకనాథరెడ్డి, వెస్ట్ సీఐగా పనిచేసి ప్రస్తుతం సత్యసాయి జిల్లా వీఆర్లో ఉన్న శివప్రసాద్ను సస్పెండ్ చేశారు. క్రైమ్ నంబర్ 176/2021 అండర్ సెక్షన్ 171 (ఎఫ్), 188 ఐపీసీ ప్రకారం అప్పట్లో ఈస్ట్ పోలీస్ స్టేషన్లో నమోదైన కేసుకు సంబంధించి హెడ్ కానిస్టేబుల్ కె. ద్వారకనాథరెడ్డి తప్పుడు సెక్షన్లతో కేసు నమోదు చేశారని, కేసు ఇన్వెస్టిగే షన్ అధికారిగా ద్వారకనాథరెడ్డి ఫిర్యాదుదారుని, సంబం ధిత పోలింగ్ అధికారులను, బీఎలలను, నేరం జరిగిన ప్రదేశంలో ఉన్న పోలీసు సిబ్బందిని, పోలింగ్ బూత్లో ఉన్న ఇతర ఓటర్లను విచారించడంలో విఫలమయ్యాడని, అలాగే నిందితుల ఓటరు ఐడీ, ఎపిక్కార్డులు, ఆధార్ కార్డులను స్వాధీనం చేసుకోవడంలో నిర్లక్ష్యం వహించా రని అందుకుగాను ఆయన్ను సస్పెండ్ చేస్తున్నట్టు డీఐజీ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అలాగే ఎస్ఐ జయస్వాములు నేరం జరిగిన ప్రదేశాన్ని సందర్శించి సాక్షులను విచారిం డంలో విఫలమయ్యారని, ఐపీసీ సెక్షన్ 171(ఎఫ్) ప్రకారం నేరాన్ని నిరూపించడానికి సాక్ష్యాలను సేకరించా ల్సిందిపోయి ఉన్నతాధికారుల ముందస్తు అనుమతి లేకుండా కేసుకు సంబం ధించినదర్యాప్తు సక్రమంగా నిర్వహించలేదనే కార ణంతో అప్పట్లో తిరుపతి వెస్ట్ పోలీస్ స్టేష న్ సీఐగా పనిచేసి ప్రస్తుతం సత్యసాయి జిల్లా వీఆర్ లో ఉన్న సీఐ శివప్రసాద్ను కూడా సస్పెండ్ చేశారు. వీరిని విధుల నుంచి









తాత్కాలికంగా తొలగిస్తున్నట్లు, అనుమతి లేకుండా వారు హెడ్క్వార్టర్స్ దాటి పోకూడదని డీఐజీ ఆదేశించారు. ఉప ఎన్నిక సమయంలో అలిపిరి పోలీస్ స్టేషన్ లో నమోదైన మరో కేసుకు సంబంధించి దర్యాప్తు చేయకుండానే కేసును మూసివేశారనే కారణంతో ఇద్దరు సీఐలను డీఐజీ వీఆరు ఆదేశించారు. అప్పట్లో అలిపిరి సీఐగా పనిచేసి ప్రస్తుతం రేణిగుంట రైల్వే సీఐగా పనిచేస్తున్న దేవేంద్రకుమార్ను, ప్రస్తుతం సీఐగా ఉన్న అబ్బన్నను అనంతపురం బదిలీ చేశారు. ఇప్పటికే ఈ ఉప ఎన్నికల అక్రమాల్లో గతంలో తిరుపతి నగర పాలక మీషనర్గా పనిచేసిన పిఎస్ గిరీషా, ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వర్రెడ్డితోబాటు మరో ము గ్గురు వెన్యూ అధికారులు సస్పెండుగురైన విషయం విదితమే. ఈ బోగస్ ఓటరుకార్డులు తయారు యడం, దొంగఓట్లు వేయించుకునేలా అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చిన సూత్రధారులు వైసిపి జాప్రతినిధులపై కూడా కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు చర్యలకు ఉపక్రమించే సూచనలు న్నాయనేది గుప్పుమంటోంది. తిరుపతిలో బోగస్ ఓట్ల నమోదులో, ఎఫిక్ కార్డులు తయారీ ఘటన 5 ఇంకా మరెంతమంది అధికారులు ఇంటికి వెళతారనేది మాత్రం అధికారవర్గాల్లో విస్తుగొలుపుతోంది. పోలీసులపై ఈసీ కొరడా..తిరుపతి ఈస్ట్, వెస్ట్ సీఐలతో పాటు తూర్పు పోలీస్ స్టేషన్ ఎస్సై జయస్వాములు, హెడ్ కానిస్టేబుల్ ద్వారకానాథ్ రెడ్డిని సైతం ఈసీ సస్పెండ్ చేసింది. అలిపిరి పోలీస్ స్టేషన్ అప్పటి సీఐ దేవేంద్ర కుమార్, విఆర్ కు బదిలీ చేశారు. తిరుపతి లోక్సభ ఉపఎన్నిక సమయంలో దొంగఓట్లు ఉన్నాయని ఫిర్యాదులు చేసినా ఉద్దేశపూర్వకంగా కేసును తప్పుదోవ పట్టించారని ఈ పోలీసులపై అప్పటినుంచి ఆరోపణలు ఉన్నాయి. సాక్ష్యాధారాలు లేవని కేసును కొట్టివేశారన్న సంగతి తెలిసిందే. తిరుపతి లోక్సభ ఉపఎన్నికల్లో దొంగఓట్ల వ్యవహారంపై పోలీసులపై ఎన్నికల సంఘం కొరడా ఝళిపించింది. తిరుపతి ఎంపీ ఉప ఎన్నిక సమయంలో అప్పటి తిరుపతి సిటీ తూర్పు, పశ్చిమ సీఐలుగా విధులు నిర్వహించిన శివ ప్రసాద్ రెడ్డి పై ఈసీ వేటు వేసింది. ఈసీ ఆదేశాల మేరకు అనంతపురం రేంజ్ డీఐజీ అమ్మిరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

ప్రజాప్రశ్న
సోమవారం 12 ఫిబ్రవరి 2024

# సంక్షేమం అభివృద్ధితో గెలుస్తాం..



**రాము –గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్):** గూడూరుమండలంలోనిపలు పంచాయతీలలో ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్, గూడూరు నియోజకవర్గ అభ్యర్థి మేరీగ మురళీధర్ ఆదివారం సుడిగాలి పర్యటన చేశారు. మాఘ మాసం మంచి గడియలలో గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్సీ మేరీగ మురళీధర్ ఎన్నికల ప్రచారానికి ఆదివారం.గూడూరుమండలంలోనిపలు పంచాయతీలలో ఆత్మీయ సమావేశాలలో పాల్గొని .పలువురు నేతలను కలిసి వైసిపి అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా రావాలని. జగనన్న కు గూడూరు నియోజకవర్గంలోనే అత్యధిక మెజార్టీతో గెలిపించాలని .దీంతో పలువురు నాయకుల సలహాలు. సూచనలు తీసుకొని .ఎన్నికల శంకరావాన్ని పూరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు .తమ సాంకేతికాలను వెల్లడించారు. ఇందులో భాగంగా విందూరు. చంబటి పాలెం. రామలింగాపురం. పగడాల పల్లి .ఈదలపల్లి. మిఠాత్మకూరు .సంతదాసు పల్లి గ్రామాలలో పర్యటించి వైసిపి నాయకులను కలిశారు. వైసిపి సీఈసీ సభ్యులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి సీనియర్ వైసీపీ నాయకులు చేవూరు విజయ మోహన్ రెడ్డి. గూడూరు 24 సోసైటీ మాజీ అధ్యక్షులు ఎల్లా శ్రీనివాసరెడ్డి. 24 సొసైటీ అధ్యక్షులు అట్లా శ్రీనివాసులు రెడ్డి .చంద్రమోహన్. సంతదాసు పల్లి సర్పంచ్ పెంచలయ్య. సుందర్ రామిరెడ్డి. రమణారెడ్డి .శ్రీనివాసులు రెడ్డి. ధనుంజయ రెడ్డి. నాగిరెడ్డి అనిల్. కుమార్ రెడ్డి. దయాకర్ రెడ్డి. మురళి రెడ్డి . సిద్ధారెడ్డి. సుబ్బానాయుడు. చక్రపాణి. శ్రీహరి నాయుడు. వెంక రెడ్డి. నాగరాజు. తదితరులను కలిసి పార్టీ అభివృద్ధికి తీసుకోవాల్సిన సూచనలు. సలహాలను తెలుసుకున్నారు .ఈ సందర్భంగా సంతదాసు పల్లి సర్పంచ్ పెంచలయ్య సహకారంతో 20 మంది సభ్యులను .వైసీపీ పార్టీలోకి సాధనంగా ఆహ్వానించి. పార్టీ కండువాలను వేసి వైసిపిలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మేలిగా మురళి దాడి మాట్లాడుతూ సమాజంలో అణిచివేతకు గురైన వర్గాలకు వైసీపీ ప్రభుత్వం ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా సముచిత ప్రాధాన్యత కల్పించి సాధికారతకు పెద్దపీట వేసింది అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా నవరత్నాలు కార్యక్రమం ద్వారా అన్ని పథకాలను విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. పేదలందరికీ ఇల్లు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్. మహిళలకు వడ్డీ రాయితీ. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం డిజిటల్ విద్య ఆన్లైన్ క్లాసులు లను ప్రభుత్వ ప్రోత్సహించింది అన్నారు. కార్పొరేట్ కళాశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులను కల్పించడం జరిగిందన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా పేదలకు ఉచిత వైద్యం సచివాలయాల ద్వారా వివిధ రకాల పింఛన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు విత్తనాలు ఎరువులు సబ్సిడీ ద్వారా అందివ్వడం జరిగిందన్నారు. విద్యవిప్లవం. మహిళా సాధికారత. స్థానిక సొపరిపాలన వంటి అంశాలలో విప్లమాత్మకమైన మార్పులు తీసుకురావడం జరిగింది అన్నారు..ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు జిల్లా బీసీ సెల్ కన్వీనర్ బట్ట గోపి యాదవ్. మైనార్టీ నాయకులు అల్తాఫ్. ఎంపీపీ గురవయ్య. సునీల్ రెడ్డి. గూడూరు మండల వైసిపి పార్టీ అధ్యక్షులు మల్లు విజయ్ కుమార్ రెడ్డి బాలకృష్ణ నాయుడు. రెండో వార్డ్ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి. చిల్లకూరు శ్రీనివాసులు. ప్రదీప్ సోషల్ మీడియా కన్వీనర్లు దుగ్గన వినోద్ యాదవ్ .గంపాల హేమచంద్ తదితరులు పాల్గొన్నారు.





# నిరుద్యోగులను మోసం చేసిన సైకో ప్రభుత్వనియువత ఓట్లతో బుద్ధి చెప్పాలి

- రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబును గెలిపించుకోవాలి
- అర్హులైన యువత ఓటు నమోదు చేసుకోవాలి
- ఏపీ వారియర్స్ నియోజకవర్గ టీం పిలుపు



**రాము– గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** నిరుద్యోగులకు నెల నెల జాబ్ కేలండర్ ప్రకటిస్తానని మోసం చేసిన వైసిపి ప్రభుత్వానికి యువత ఓట్లతో బుద్ధి చెప్పాలని ఏపి వారియర్స్ నియోజకవర్గ టీమ్ కార్యవర్గ సభ్యులు పిలుపు నిచ్చారు. గుడూరు నియోజకవర్గం లో రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు, గూడూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి పాశం సునీల్ కుమార్ సూచనల మేరకు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏపి వారియర్స్ నియోజకవర్గ టీమ్ విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వారియర్స్ టీం కార్యవర్గ సభ్యులు సభ్యులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క విద్యార్థి , యువత ఓట్లు నమోదు చేసుకోవాలని అని అన్నారు. యువత రాష్ట్ర ప్రగతికి నాంది అని అభివృద్ధి చేసే నాయుకుడు చంద్రబాబు నాయుడును గెలిపించాలన్నారు.రాష్ట్రంలో ఇప్పటికి 45 లక్షల మంది కొత్త ఓటర్లు గా నమోదు చేసుకున్నారని వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. అర్హులైన యువత ఈ నెల 15 వ తేదీ లోపు నమోదు చేసుకోవాలని నమోదు చేసుకోవాలని తెలియజేసారు.తెలుగుదేశం జనసేన ఉమ్మడి కూటమి లో భాగంగా గెలిచాక 20 లక్షల ఉద్యోగాలు రూపకల్పనకు సిద్ధం చేసారని అన్నారు.అదేవిధంగా యువగళం నిది క్రింద ఉద్యోగం వచ్చే వరకు నిరుద్యోగులకు నెలకు 3000 రూపాయలు ఇచ్చే విధంగా నారా లోకేష్ మేనిఫెస్టో ప్రకటించారన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాల రూపకల్పనకు చంద్రబాబు నాయుడు ప్రణాళిక లను రూపొందించారాన్నారు. ప్రతి ఒక్క ఓటరు సైకిల్ గుర్తుకు ఓటు వేసి అందరికి అందుబాటులో వ్యక్తి సునీల్ కుమార్ గెలిపించుకొని , రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి గుండాల లీలావతి , పార్లమెంట్ జిల్లా ప్రధానకార్యదర్శి మట్టం శ్రావణి, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు అసనాపురం వెంకటేష్, తెలుగుయువత పార్లమెంట్ నాయకులు ప్రణీత్ యాదవ్ , వేముల సునీల్ ,గుండాల సందీప్ ,మల్లి కళ్యాణ్ కృష్ణ ,అల్లం వెంకట సాయి ,తదితరులు పాల్గొన్నారు.

## యువత ఓటు హక్కు వినియోగించుకోవాలి

**రాము –గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** మేజర్ న్యూస్ బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు మిట్ట వంశీ .బీజేవైఎం తిరుపతి జిల్లా అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు ఓటు హక్కు వినియోగిం చడం కేంద్ర ప్రభుత్వం బిజెపి చేసినటువంటి పథకాల ను గూర్చి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం స్థానిక గూడూరు రెండో పట్టణం పరిధిలోని విద్యాలయ కళాశాలలో డిగ్రీ విద్యార్థులతో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరి మనోజ్ కుమార్ మాట్లాడుతూ. ప్రతి ఒక్క యువత ఓటు హక్కును వినియోగించుకొని కేంద్రంలో బిజెపికి మరోసారి ఆంధ్ర రాష్ట్రంలో ఒకసారి అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా బిజెపి ప్రవేశపెట్టినటువంటి పథకాల గూర్చి అదేవిధంగా అయోధ్య రామ మందిరం నిర్మాణం, 370 ఆర్టికల్ రద్దు, త్రిపుల్ తలాక్, కరోనా సమయంలో ప్రపంచ దేశాలకు వ్యాక్సిన్ అందించడం, జి20 అనేక నూతన అధ్యయ నానికి బిజెపి చేసినటువంటి కార్యక్రమాలను వివరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ రెడ్డి, బీజేవైఎం నాయకులు శంకర్ చైతన్య, ప్రదీప్ ,నవీన్ ,కిరణ్ ,రోషన్ సాయి దినేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాప్రశ్న
సోమవారం 12 ఫిబ్రవరి 2024



## ఓజిలి ఎస్సైనుమర్యాదపూర్వకంగా వైకాపా నాయకులు అమరేంద్ర

**రాము- ఓజిలి ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** ఓజిలి మండల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన రవిబాబును ఆదివారం ఓజిలి మండలం లోని అత్తి వరం గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుపాల్చూరు .అమరేంద్ర యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట పలువురు ఉన్నారు..

## సొంత నిధులతో రాంపు మరమ్మతులు



**రాము ఓజిలి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్)** సులూరుపేట ఎమ్మెల్యే మరియు మాజీ టిటిడి పాలకమండలి సభ్యుడు కిలివేటి సంజీవయ్య ఆదేశాల నుసారం ఆచార్లపార్లపల్లి కొండపల్లిపాడు నుండి వెంకటరెడ్డి పాలెం మీద ఓజిలి కి, గూడూరు, నాయుడుపేట కు వెళ్ళే దారి మధ్య(నక్కల కలువ రాంపు)లో తుఫాను కు కొట్టుకుపోయే వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇదే విషయాన్ని ఓజిలి మండల యూత్ అధ్యక్షుడు బట్టా పృద్వి కృష్ణ యాదవ్ (బట్టా బ్రదర్స్) స్పందించి నిత్యం పొలాల్లోకి వెళ్ళే రైతులు ప్రయాణికులు, వాహన దారులు ఇబ్బంది పడకుండా రోడ్ కు గ్రావిల్ తోలించరు. ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## విద్యార్థులకు రక్షణ కల్పించలేని నాయుడుపేట మున్సిపాలిటీ కమిషనర్

### -పేరెంట్స్ డే తల్లిదండ్రులు పిల్లల కోసం పడే ఆవేదన




సూళ్లూరుపేట ప్రతినిధి (ప్రశ్న న్యూస్) తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం నాయుడుపేట మండలం లోతు వాని గుంట సమీపంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రెసిడెన్ స్కూల్ కి పేరెంట్స్ డే రోజున పిల్లల తల్లిదండ్రులు వెళ్లాలి అంటే ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది ఎందుకంటే మునిసిపాలిటీ పరిధిలో ఉన్న నాయుడు పేట లోతువనిగుంట టు గాంధీ మందిరం దాకా సిమెంట్ రోడ్డు మున్సిపాలిటీ పరిధిలో వేస్తున్న ప్రజలకు ప్రాణ రక్షణ లేకుండా పోయింది ఎందుకంటే ఎవరు పడితే వాళ్ళు రోడ్డుని ఆక్రమించుకుని లక్షలలో బిజినెస్ చేసుకుంటున్నారు ప్రయాణికులకి పోయే వాహనాలకు దారి లేకుండా ఆ క్రమంలో జరుగుతుంటే అటు మున్సిపాలిటీ ఇటు పోలీస్ శాఖ ప్రజలకు రక్షణ కల్పించలేని పరిస్థితిలో నాయుడుపేట దీని స్థితిలో ఉన్నాదని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రెసిడెన్సి స్కూల్లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇకనైనా ప్రభుత్వం కల్పించుకుని మా బిడ్డలకు రక్షణ కల్పించాలని తిరుపతి కలెక్టర్ ని వేడుకుంటున్నారు.

# జగన్ సైకో... ఆయనది అరాచకపాలన

- రాజధాని లేకుండా పరిపాలన చేయడమేంటీ?
- ఉన్న రాజధానిని డెవలప్‌మెంట్ చేయకుండా గాలికొదిలేయడమేమిటీ?
- ప్రజాసౌలభ్యంగా రాజధాని ఏర్పాటుకు డిజైన్ చేయించిన చంద్రబాబు
- అరాచకపాలనతో పైశాచిక ఆనందం పొందుతున్న జగన్‌బాబు
- నారాయణ సంస్థలపై 200 మంది పోలీసులతో సోదాలు చేయడం అక్రమం
- అన్ని గమనిస్తున్న ప్రజలు సరైన సమయంలో వైసీపీకి తగిన బుద్ధి చెబుతారు
- 13వ డివిజన్‌లో బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ నిర్వహించిన మాజీ మంత్రి డాక్టర్ నారాయణ
- డివిజన్‌లో ఘనస్వాగతం పలికిన టీడీపీ శ్రేణులు, ప్రజలు
- మహిళల జీవనోపాధి కోసం తోపుడుచెక్కబండ్లను అందజేసిన మాజీ మంత్రి డాక్టర్ నారాయణ




**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** సైకోలా పైశాచిక ఆనందం సాగిస్తూ... రాజధాని రాష్ట్రంలో అరాచకపాలన సాగిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు తగిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని మాజీ మంత్రి, నెల్లూరు నగర నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ పొంగూరు నారాయణ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 13వ డివిజన్ కొరివారికండ్రిగ, వడ్డిపాలెం ప్రాంతాల్లో పర్యటించారు. డివిజన్‌కు విచ్చేసిన నారాయణకు స్థానిక టీడీపీ శ్రేణులు, ప్రజలు అడుగడుగునా ఘనస్వాగతం పలికారు. పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. చిరువ్యాపారులు చేసుకునే మహిళలకు తోపుడుచెక్కబండ్లను అందజేసి నారాయణ దాతృత్వం చాటుకున్నారు. తమ జీవనోపాధి నిమిత్తం తోపుడుబండ్లను అందజేసిన మాజీ మంత్రి నారాయణకు వారు చేతులెత్తి నమస్కారం చేసి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ఆయా ప్రాంతాల్లోని ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. తదనంతరం ఇంటికి వెళ్లి బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ కరపత్రాలను ప్రజలకు అందజేశారు. మనందరం బాగుండాలన్నా, నెల్లూరుతో పాటు రాష్ట్రంలో అభివృద్ధి జరగాలన్నా చంద్రబాబు రావాలని, ఇందుకు అందరు మద్దతు తెలియజేయాలని ఆయన ప్రజలను కోరారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా కొరివారికండ్రిగలో పర్యటించినప్పుడు పలు సమస్యలు తన దృష్టికి వచ్చాయని తెలిపారు. ఈ ప్రాంతం ఎండోమెంట్‌లో ఉండడం వల్ల పలుమార్లు స్థానికంగా ఉండేవారు ఇబ్బందులు పడుతున్నారన్నారు. టీడీపీ ప్రభుత్వం రాగానే స్థానికుల సమస్యలను శాశ్వితంగా పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ప్రపంచంలో ఉన్న టాఫ్ ఐదు రాజధానిగా ఉండేలా ఆంధ్రప్రదేశ్‌లో రాజధాని ఉండాలని టీడీపీ ప్రభుత్వహయాంలో చంద్రబాబు ఆదేశించారని తెలిపారు. ఆ మేరకు ప్రపంచంలో బాగా డిజైన్ చేసే లండన్‌లోని నార్మన్ ఫార్టర్ అండ్ పార్టరస్ వారి చేత ప్రణాళికలు చేయించామని తెలిపారు. ఈ క్రమంలో అమరావతిలోని రాజధాని ప్రాంతంలో 9 వేల కోట్ల రూపాయల ఖర్చుతో రోడ్లు, అండర్‌గ్రౌండ్‌సిస్టమ్, ఎలక్ట్రిసిటీ, తదితర పనులు కూడా చేయడం జరిగిందన్నారు. ప్రజలకు పరిపాలన సౌలభ్యం కోసం సచివాలయభవనాలు సౌకర్యవంతంగా తీర్చిదిద్ది పనులు కూడా చేపట్టడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలోని ఏ జిల్లా నుంచి అయిన సచివాలయానికి వస్తే ఇబ్బంది పడకుండా అన్ని శాఖలు అధికారులు, ప్రజాప్రతినిధుల కోసం ఒకే భవనంలో ఉండేలా ప్రణాళికతో డిజైన్ చేసి రూపకల్పన చేశామని చెప్పారు. కానీ నేడు వైసీపీ పాలనలో పరిపాలన విధానం తెలియక, అంతగొప్ప రాజధాని ప్రాంతాన్ని ముళ్లకంపచెట్లు నిండిపోయేలా గాలికొదిలేయడం దౌర్భాగ్యమన్నారు. లండన్ స్థాయిలో అమరావతి రాజధానిని డెవలప్ చేయాలని చూశామని చెప్పారు. ఏ దేశం నుంచి అతిథులు వస్తే అమరావతి రాజధానిని తప్పకుండా చూసేలా డిజైన్ చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర భవిష్యత్‌ను నిర్ణయించే రాజధాని నిర్మాణానికి జగన్‌మోహన్‌రెడ్డి అరాచకపాలనతో నాశనం చేశారని మండిపడ్డారు. త్వరలో రానున్న చంద్రబాబునాయుడు పాలనలో తిరిగి రాజధాని బ్రహ్మాండంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. ఓ విలేఖరి అడిగిన ప్రశ్నకు సమాధానంగా జగన్ సైకో అంటూ ఎద్దేవా చేశారు. ఆయన వైఖరి కక్షసాధింపే అని చెప్పారు. ఇటీవల నారాయణ సంస్థలపై అక్రమంగా సోదాలు చేసి భయానక వాతావరణం సృష్టించారని తెలిపారు. ఏదైనా ఉంటే డ్రగ్స్ ఫార్మసీ అధికారులు మాత్రమే వచ్చి తనిఖీలు చేయాలని గాని, అలా కాకుండా దాదాపు 200 మంది పోలీసులను తీసుకొచ్చి అరాచకం సృష్టించడం ఏమిటని ప్రశ్నించారు. అంత గందరగోళం చేసిన అధికారులు చివరాఖరకు ఏమీ లేదని క్లీన్‌షీట్ ఇచ్చారన్నారు. అక్రమాలు, దోపిడీలు చేయడం తమకు చేతకాదని చురకలంటించారు. అన్ని గమనిస్తున్న ప్రజలు రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.





ప్రజాప్రశ్న
సోమవారం 12 ఫిబ్రవరి 2024

# మెగా వైద్యశిబిరంకు అనూహ్య స్పందన



**రికార్డ్ స్థాయిలో 1100మంది పిల్లలకు వైద్య సేవలు**

**ఉచితంగా మెడికల్ కిట్లు పంపిణీ**

**తిరుపతి బ్యూరో ( ప్రశ్న న్యూస్)** తెలుగుదేశం పార్టీ చిత్తూరు జిల్లా పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆదేశాలతో, పులివర్తి సుధారెడ్డి పర్యవేక్షణలో వారి కోడలు డాక్టర్ పులివర్తి త్రిష్య రెడ్డి నిర్వహిస్తున్న మెగా వైద్యశిబిరంకు అనూహ్య స్పందన వస్తుంది. పాకాల పట్టణంలో డాక్టర్ పులివర్తి త్రిష్య రెడ్డి ఆదివారం మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా పులివర్తి సుధారెడ్డి మాట్లాడుతూ గత వారం దామలచెరువులో నిర్వహించిన మెడికల్ క్యాంపు కు మంచి స్పందన వచ్చింది. చిన్నపిల్లల దంత సమస్యలు, ఈఎన్టీ, ఇతర సమస్యలకు వైద్య సేవలు అందిస్తున్నాం. ఈమధ్య కొందరు టైం పాస్ కోసం మెడికల్ క్యాంపు పెట్టారు. అర లీటరు బ్లడ్ తీసుకుని , ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్లను తీసుకుని దొంగ ఓట్లు నమోదు కు ఉపయోగించుకున్నారు.

ప్రపంచంలో ఎక్కడా ఉచిత మెడికల్ క్యాంపు కు ఆధార్ కార్డులు తీసుకోరు. ఒక్క చంద్రగిరి నియోజకవర్గంలోనే ఇలాంటి ఘటనలు జరిగాయి. ఇది మంచి మనసుతో పిల్లలు కోసం ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు. అలాగే మల్టీ విటమిన్ సిరప్, ప్రోటీన్ పౌడర్, దగ్గు మందు, ఓఆర్ఎస్ ప్యాకెట్స్ ఉన్న మెడికల్ కిట్స్ అందజేశామని ఆమె చెప్పారు. ఎక్కువ మంది పిల్లలకు తాగునీరు కారణంగా సమస్యలు వస్తున్నాయి. మనం తాగే నీరు కలుషితం కావటం కారణంగా వాంతులు, విరోచనాలు అవుతుంటాయి. నియోజకవర్గంలో చాలా చోట్ల సురక్షితమైన మంచి నీరు లభించడం లేదు. దీనికి తోడు కాలువలు శుభ్రం చేయకపోవడం కారణంగా దుర్వాసన తో రోగాలు వస్తున్నాయి. చాలా ప్రాంతాల్లో డ్రైనేజీతో తాగునీరు కలవటం ద్వారా సమస్యలు తలెత్తుతున్నాయి. ఒకరిని విమర్శించడానికి చెప్పడం లేదు. ఇవి ఇక్కడి వాస్తవ పరిస్థితులు. చాలా ప్రాంతాల్లో కలుషితమైన నీరు ఎక్కువగా ఉంది. పిల్లలకు వేడినీళ్లు ఇవ్వాలి. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాలువలు శుభ్రం చేయించడం, మంచి నీరు అందించడం వంటి కార్యక్రమాలు చేపడుతుందన్నారు. రాబోవు కాలంలో కూడా వైద్యం, విద్యకు ప్రాధాన్యత ఇస్తాం. హాస్పిటల్ లో వైద్యులు, నర్సులు, మందులు లేవు. అత్యవసరమైతే పట్టణాలకు పరుగులు పెట్టాల్సిన పరిస్థితి నెలకొంది. పాకాలలో హాస్పిటల్ అభివృద్ధి చేస్తూ చిన్నపిల్లల కోసం ప్రత్యేక విభాగం ఏర్పాటు చేస్తాం. 10 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా బాధ్యతలు నిర్వహిస్తున్న చెవిరెడ్డి ఏమి చేయరు... చేయలేరు. ఏదైనా ఒక పని చేస్తే పదిమందికి ఉపయోగపడే విధంగా ఉండాలి. సిమెంట్ బల్లలు, సూచిక బోర్డులు వల్ల ప్రచారం తప్ప ప్రజాప్రయోజనం ఉండదని పులివర్తి సుధారెడ్డి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు,కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.








## మర్రిపాడు ఎస్ఐ ముందస్తు అప్రమత్తతో తప్పిన ప్రమాదం

**మర్రిపాడు ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** నిద్రమత్తులోకి జారుకున్న బద్వేల్ వైపు నుండి నెల్లూరు వైపు వెళ్తున్న లారీ డ్రైవర్ మర్రిపాడు లో గమనించిన లారీని వెంబడించి పొంగూరు కండ్రిక వద్ద లారిని నిలిపివేసిన.. ఎస్ఐ విశ్వనాధ్ రెడ్డి నిద్ర మత్తులో ఉన్న లారీడైవర్ ని నీళ్లతో ముఖాన్ని కడిగించిన. ఎస్ఐ విశ్వనాధ్ రెడ్డి ఎస్ ఐ విశ్వనాధ్ రెడ్డి అప్రమత్తతతో జాతీయ రహదారిపై తప్పిన ప్రమాదం నిద్రమత్తులో ఉన్న లారీ డ్రైవర్ ని డిసిపల్లి టోల్ ప్లాజా వద్ద పడుకోవాలని సూచించిన ఎస్ఐ విశ్వనాధ్ రెడ్డి

## శాస్త్రీయ నృత్యాలను సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత మనదే

**ఎంపీపీ గడ్డం అరుణారెడ్డి**

**రాము- ఓజిలి ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి శాస్త్రీయ కళలకు, సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేయడం సంతోషంగా ఉన్నారు ఓజిలి ఎంపీపీ గడ్డం అరుణారెడ్డి. తన సొంత ఊరు భట్లకనుపూరు గ్రామం లోని వెయ్యాలనాటి అపురూప శిల్ప సంపద కలిగిన, మహా మహిమాన్వితమైన శక్తి కలిగిన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానము ను సరికొత్త హంగులతో కుంభాభిషేకం నిర్వహించి, అప్పటి నుంచి నిత్య కైంకర్యల తో శోభాయమానంగా గుడి లో జరిగే అన్ని ప్రత్యేక కార్యక్రమాలకు దేవాదాయ శాఖ వారి తో కలిసి అంగరంగ వైభవంగా స్వామి అమ్మవార్ల కు పూజలు నిర్వహిస్తున్నారు. తై అమావాస్య ఉత్సవాల్లో భాగంగా భరతనాట్య కళాకారులచే నృత్య ప్రదర్శన చేయించి వారిని సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ శాస్త్రీయ కళలను ప్రోత్సహించి వారికి చేయుతనివాల్సిన బాధ్యత మన మీదే ఉందని, యువత పాశ్చాత్య సాంప్రదాయాలకు అలవాటు పడి తప్పు దోవలో పయనించడానికి అవి సహకరి స్తాయని అదే సాంప్రదాయం నృత్యాలను, కళాకారులను ప్రోత్సహించి ముందుకు తీసుకు వెళ్తే కళలతో పాటు యువత కూడా సన్మార్గంలో కొనసాగుతారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఎవరికైనా కళల పట్ల అంకితభావం తో విద్యను నేర్చుకుని ముందుకు పోవాలనుకునే వారికి నేను సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నానని తెలియజేశారు.



# సంధ్యారాణి ఎన్నో రికార్డులు సాధించాలి





**గూడూరు కు మంచి పేరు తేవాలి**

**ప్రగతి సేవా సంస్థ అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్**

**మాజీ ఎమ్మెల్యే పాశింసంధ్యారాణి నిఘనంగా సన్మానించిన ప్రగతి సేవా సంస్థ సభ్యులు**

**రాము- గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్)** మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ సతీమణి పాశిం సంధ్యారాణి నా ప్రగతి సేవా సంస్థ సభ్యులు ఘనంగా సన్మానించారు. పాశిం సంధ్యారాణి యోగాలో ఎన్నో అవార్డులురికార్డు లునెలకొల్పాలని గూడూరు పేరు ఉన్నత స్థాయిలో నిలబెట్టాలని ఆశిస్తున్నట్లు ప్రగతిసేవా సంస్థ అధ్యక్షుడు చంద్రశేఖర్ తెలియజేశారు . గూడూరు పట్టణంలోని ఆది వారం గూడూరు మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ నివాసంలో మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ సతీమణిసంధ్యారాణి యోగా పోటీలలో నోబెల్ రికార్డు నెలకొల్పిన సందర్భంగా గూడూరు పట్టణానికి చెందిన ప్రగతి సేవాసంస్థసభ్యులు మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ నివాసంలో ఆయన సతీమణిసం ధ్యారాణిని కలిసి అభినందనలు తెలిపారు. హైదరాబాదుకు చెందిన యోగ అకాడమీ సూర్యనమస్కారాలు అంశంలో ఆన్లైన్లో నిర్వహించిన పోటీలలో సంధ్యారాణి తక్కువ సమయంలో 108 సూర్య నమస్కారాలు పూర్తి చేసి వరల్డ్ రికార్డ్ సృష్టించింది. ఆమెకు ఢిల్లీ నుండి నోబెల్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధులు సర్టిఫికెట్ మరియు బహుమతిని అందజేశారు. ప్రగతి సేవా సంస్థ సభ్యులు గూడూరు పట్టణంలోని ఆమె నివాసంలో ఆ మెను కలిసి శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు సునీల్ కుమార్ మరియు సంధ్యా రాణి దంపతులకు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మా ట్లాడుతూ తన సతీమణి సంధ్యారాణి యోగాలో రికార్డు నెలకొల్పడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ప్రగతి సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు

ప్రజాప్రశ్న సోమవారం 12 ఫిబ్రవరి 2024

# వ్యవసాయ రంగానికి విద్యుత్ 9గంటలు అందించాలి

**▶▶ లేని పక్షంలో రైతులతో కలసి డిఈ కార్యాలయంను ముట్టడి చేస్తాం**

**▶▶ మాజీ శాసన సభ్యులు, నియోజకవర్గం అభ్యర్థి,పాశిం సునీల్ కుమార్**



**రాము- గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్)** వ్యవసాయ రంగానికి ఇస్తానన్న 9 గంటల విద్యుత్ ను అంతరాయం లేకుండా ఇవ్వాలి లేని పక్షంలో రైతులతో కలసి డి ఈ కార్యాలయంను ముట్టడి చేస్తాం-మాజీ శాసన సభ్యులు, నియోజకవర్గం అభ్యర్థి,పాశిం సునీల్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ...అబద్దపు మాటలతో అధికారంలోకి వచ్చి అందరిని మోసం చేసింది ఈ ప్రభుత్వం.వ్యవసాయ రంగానికి 9 గంటలు విద్యుత్ ఇస్తామని చెప్పి కోతలు విదిస్తుంది.మొన్న మిచౌంగ్ తుఫాను వలన నష్ట పోయిన రైతులు కోలుకుని వ్యవసాయం చేసుకుంటూ ఉంటుంటే ఇపుడు ప్రభుత్వం వారికి ఇవ్వవలసిన విద్యుత్ ను కట్ చేస్తూ అందిస్తుంది.వర్షా కాలంలో మాత్రం 9 గంటలు ఇచ్చి , ఎండాకాలం లోమాత్రం 7 గంటలు మాత్రమె విద్యుత్ ను ఇస్తుంది. దీని వలన రైతులు చాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని ప్రాంతాల నందు వ్యవసాయానికి నీరు అందక ఇబ్బంది పడుతుంటే దానికి తోడుగా ప్రభుత్వం విద్యుత్ కోతలు విదిస్తుంది.ఇలా నిరంతర విద్యుత్ అంతరాయం వలన రైతులు వ్యవసాయ పనులు చేసుకోలేక పోతున్నారు.వేసిన పంటలకు సరిగా నీరు పెట్టుకోలేక నానా అవస్థలు పడుతున్నారు.విద్యుత్ అధికారులు వెంటనే ఈ విషయమై స్పందించి వ్యవసాయ రంగానికి అందించాల్సిన 9 గంటల విద్యుత్ ను అంతరాయం లేకుండా అందించాలని లేని పక్షంలో రైతులతో కలసి డి ఈ.కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని అన్నారు.

## బంద్ ను విజయవంతం చేయండి

**రాము గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీన నిర్వహించనున్న బంద్ ను విజయవంతం చేయాలని సీఐటీయూ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు బీవీ రమణయ్య అన్నారు. ఆదివారం స్థానిక సీపీఎం కార్యాలయంలో ఆటో డ్రైవర్ల యూనియన్ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిట్ అండ్ రన్ కేసుల్లో డ్రైవర్లకు పది సంవత్సరాల జైలు శిక్ష, జరిమానా విధించేలా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాన్ని రద్దు చేయాలన్నారు. అనంతరం ఆటో డ్రైవర్ల యూని యన్ పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మహబూబ్ బాషా, కార్య దర్శిగా కాలేషా, ఉపాధ్యక్షుడుగా కార్యక్రమంలో భాస్కర్, ట్రెజరర్గా ప్రసాద్, సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రమేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే సీపీఎం కార్యాలయంలో వామపక్షాల ఆధ్వర్యంలో రౌండ్టుబుల్ సమావేశం నిర్వహించారు. ఈనెల 16వ తేదీన నిర్వహించనున్న గ్రామీణ బంద్ను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో శివకుమార్, శశి కుమార్, వెంకట్రామిరెడ్డి, బీవీ రమణయ్య, సురేష్, ప్రసాద్, గోపీనాథ్, కోటే శ్వరరావు, శంకరయ్య, మధు, శ్రీనివాసులు, ఉష, చంద్రయ్య, రాధాకృష్ణ, ప్రభాకర్, సీవీఆర్ కుమార్, భాస్కర్, శ్రీరాములు, చంద్రయ్య, నారాయణ, రమేష్, రోజులకి గ్రామానికి చెందిన ఆటో యూనియన్ అధ్యక్షులు షేక్ మబూబాషా, సహాయ అధ్యక్షులు ఓజిలి భాస్కర్ , కార్యదర్శి నూర్ కాలేషా, సహాయ కార్యదర్శి షేక్ జంషీద్ అహ్మద్ , ట్రెజరర్ సాయి ప్రసాద్ , పి శ్రీనివాసులు కే సీనయ్య, శ్రీనివాసులు, రామచంద్రయ్య, కస్తూరయ్య, గౌతమ్ కృష్ణ, నజీర్ , ఇస్మాయిల్,తదితరులు పాల్గొన్నారు.




# ప్రజాప్రభుత్వం ఏర్పాటుకు కలిసినడుస్తాం





**▶▶ మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణను కలిసిన కాప్స్ రాక్స్ నెల్లూరు టీమ్ సభ్యులు**

**▶▶ రానున్న ఎన్నికల్లో అందరం కలిసి టీడీపీ జెండా ఎగురవేద్దాం**

**▶▶ కాప్స్ రాక్స్ నెల్లూరు టీమ్ సభ్యులను ఆప్యాయంగా పలకరించిన మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ**

**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్ ) :** నెల్లూరులో మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ సిటీ ఇన్చార్జ్ డాక్టర్ పొంగూరు నారాయణని కాప్స్ రాక్స్ నెల్లూరు టీం సభ్యులు ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా వారితో నారాయణ పలు విషయాలపై చర్చించారు. అనంతరం కాప్స్ రాక్స్ టీమ్ సభ్యులు మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజాప్రభుత్వం ఏర్పాటుకు కలిసి నడుస్తామని నారాయణకు భరోసా ఇచ్చారు. ఎన్నికల్లో గెలిచేందుకు కేఆర్ టీం సభ్యులకు పలు బాధ్యతలు ఇవ్వాలని వారు నారాయణను కోరారు. అందరం బాధ్యత కలిసి పని చేసి ప్రజాసుపరిపాలన కోసం చంద్రబాబు నాయుడుకు మద్దతు తెలుపుతున్నట్లు స్పష్టం చేశారు. మాజీ మంత్రి నారాయణను కలిసిన కాప్స్ రాక్స్ టీమ్ సభ్యులు స్టేట్ పిఆర్ఓ పసుపర్తి కిషోర్, గాదిరాజు అశోక్, బావిశెట్టి వెంకట కిషోర్, శివ, రమేష్, సుచిత్, జనసేన పార్టీ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, తదితరులు ఉన్నారు.

# డాక్టర్ ఎం. పెంచలయ్యను సన్మానించిన పనబాక భూలక్ష్మి దంపతులు

**నాయుడుపేట ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** నెల్లూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.పెంచలయ్య ను ఆదివారం నెల్లూరు పార్లమెంటు తెలుగు మహిళ అధ్యక్షురాలు పనబాక భూలక్ష్మి ఘనంగా సన్మానించారు. నాయుడుపేట పట్టణంలోని డాక్టర్ ఎం పెంచలయ్య నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలసిన పనబాక భూలక్ష్మి దంపతులు డాక్టర్ ఎం పెంచలయ్య దంపతులకు శాలువాలు కప్పి, పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు



తెలియజేశారు.రిపబ్లిక్ డే దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా డాక్టర్ ఎం పెంచలయ్య అవార్డు అందుకున్న నేపథ్యంలో పనబాక దంపతులు డాక్టర్ పెంచలయ్యను సన్మానించారు.ఈ కార్యక్రమంలో పనబాక చిన్న గంగయ్య,పనబాక గంగాధరయ్య, పనబాక గంగరాజు, బాలయ్య తదితరులు ఉన్నారు.

# నేడు వైసీపీ అభిమానులకు యాత్ర టు స్పెషల్ షో

**▶▶ గూడూరు జడ్పీటిసి యామిని,జగనన్న సేవ సమితి అధ్యక్షుడు మహేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో యాత్ర టూ సినిమా**

**▶▶ సినిమా విక్షించేందుకు రానున్న ఎమ్మెల్సీ మేరీగ, సిఈసి సభ్యులు ఎల్లసిరి**

**రాము- గూడూరు (ప్రతినిధి ప్రశ్న న్యూస్) :** నేడు గూడూరు పట్టణంలోని సంఘం థియేటర్ లో ఉదయం 11 గంటలకు యాత్ర టు సినిమా నియోజకవర్గంలోని దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అభిమానులకు వైసీపీ నాయకులకు కార్యకర్తల కొరకు ఉచితంగా యాత్ర టు సినిమా ప్రదర్శించడం జరుగుతుందని గూడూరు జడ్పీటిసి ఊటుకూరు యామిని,జగనన్న సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఊటుకూరు మహేందర్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ యాత్ర సినిమా ద్వారా డైరెక్టర్ మహి వి రాఘవ రాజశేఖర్ రెడ్డి నిజ జీవితాన్ని ప్రజలందరికీ కళ్లకు కట్టినట్లు చూపించడం జరిగిందన్నారు.రాజశేఖర్ రెడ్డి ఆశయాలను ఉనికి పుచ్చుకొని ఆంధ్ర రాష్ట్రాన్ని రాజశేఖర్ రెడ్డి ఎలా అయితే అభివృద్ధి పదంలో నడిపించాలని కోరుకున్నారు.అదేవిధంగా జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన నాటి నుండి ఆంధ్ర రాష్ట్రాన్ని అంతగా అభివృద్ధి పరిచిన విషయం ప్రజలందరికీ విదతమన్నారు. కానీ రాజశేఖర్ రెడ్డి మరణించిన అనంతరం జగన్మోహన్ రెడ్డి పడిన బాధలను కష్టసుఖాలను కళ్ళకు కట్టినట్లు చూపించిన మహి వి రాఘవ చిత్రించిన యాత్ర టు సినిమా ను గూడూరు



నియోజవర్గ రాజశేఖర్ రెడ్డి,జగన్మోహన్ రెడ్డి అభిమానులకు, వైసిపి నాయకులకు,కార్యకర్తల కోసం ఉచితంగా ఒక ఆట చూపించడం తమ బాధ్యతగా స్వీకరించి ముందుకు రావడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ ప్రత్యేకమైన యాత్ర టు ఆటను వీక్షించేందుకు ఎమ్మెల్సీ మేరుగ మురళీధర్,సీఈసీ సభ్యులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి పాల్గొన్నట్లు ఆయన వివరించారు.